మంచిర్యాల అర్బన్ : చిన్నారులు, యువతులు, మహిళల విన్యాసాలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ : యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

తాండూర్‌లో యోగాసనాలు వేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

ఘనంగా యోగా దినోత్సవం

నమస్తే నెట్‌వర్క్ : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓం అష్టోత్తర యోగాపీఠ్ గురుజీ గుండా విజయ్ ఆర్య, ఫిట్‌నెస్ సెంటర్ గురుజీ శ్రీనివాస్, వివేకానంద యోగా ట్రస్ట్ గురుజీ శ్రీనివాసరెడ్డి, మైత్రి యోగా ప్రకృతి చికిత్స కేంద్రం గురుజీ సుకుమార్, మండ శ్రీనివాస్ గురుజీ, ముక్తా వేణు గురుజీ ఆధ్వర్యంలో యోగా విన్యాసాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్, మంచిర్యాల వాసవిక్లబ్ అధ్యక్షుడు తోట ప్రవీణ్, కార్యదర్శి వెంకటేశ్వర్, కోశాధికారి వుత్తూరి శివప్రసాద్, వాసవిక్లబ్ నాయకులు కేశెట్టి వంశీకృష్ణ, వుల్లూరి బాలమోహన్, దొంతుల ముఖేష్ పాల్గొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి బోయన శ్రీనివాస్, సిబ్బంది వేడుకలను జరుపుకున్నారు. సీనియర్ సివిల్ జడ్జి అర్పిత, రెండో అదనపు సివిల్ జడ్జి నిరోష నిర్వహించారు. జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సంపత్, కోర్ట్ ఏవో, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జ్యోత్స్న చంద్రధత్ ఆధ్వర్యంలో వనిత వాక్కు ఫౌండేషన్ సభ్యులు ప్రదర్శన ఇచ్చారు. కో-ఫౌండర్స్ తాళ్లపల్లి కవిత, కుర్మ సునీత, డిస్ట్రిక్ట్ కమిటీ జనరల్ సెక్రటరీ మంజుల, టౌన్ కమిటీ ప్రెసిడెంట్ రాచకొండ చందన, ట్రెజరర్ బియ్యాలా భవాని, డిస్ట్రిక్ట్ కమిటీ జాయింట్ సెక్రటరీ పద్మ రెడ్డి, రుద్రమాదేవి, బొల్లం పద్మ, రేఖ పాల్గొన్నారు. నస్పూర్‌లోని సమీకృత భవన సముదాయం ఆవరణలో మంచిర్యాల అదనపు కలెక్టర్, డీఎంహెచ్‌వో అనిత, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపా రేఖ, ప్రభుత్వ దవాఖాన పర్యవేక్షకుడు హరిశ్చంద్రారెడ్డి, యోగా శిక్షకులు లక్ష్మణ్.., జన్నారం మండల కేంద్రంలో జ్యోతి గార్డెన్‌లో

మంచిర్యాల అర్బన్ : పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

ఎంపీటీసీ సభ్యుడు కొంతం శంకరయ్య, మధుసూదన్‌రావు, విద్యార్థులు, యువకులు.., కన్నెపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు.., కోటపల్లి మండలం బావనపల్లి సమీపంలోని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థకు చెందిన నీలగిరి ప్లాంటేషన్‌లో మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేశ్ కుమార్, ఫీల్డ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, వాచర్ లచ్చన్న, ఓదెలు.., జైపూర్‌లోని ఎస్టీపీపీలో జీఎం బస్విరెడ్డి, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్, ఏజీఎం ఎఫ్‌జీడీ సుధాకర్, పిట్ సెక్రటరీ సత్యానారాయణ, సీఎంవోఏ నాయకులు సంతోష్‌కుమార్, పీఎం రామశాస్త్రి, సీఐఎస్‌ఎఫ్ కమాండెంట్ యోగేశ్‌ఫర్మార్.., హాజీపూర్‌లోని ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ జమీల్ బాషా, బెటాలియన్ సిబ్బంది.., ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు.., సీసీసీ నస్పూర్ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వివిధ డిపార్ట్‌మెంట్ల హెచ్‌వోడీలు, విద్యార్థులు, అధ్యాపకులు.., దండేపల్లి మండలం లింగాపూర్ మోడల స్కూల్‌లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగవర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు.., కాసిపేట మండలం పల్లంగూడ ఉపాధి హామీ పని స్థలం వద్ద ఈజీఎస్ అధికారులు, కూలీలు, తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు.., తాండూర్ పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో మండల వాకర్స్ ఆధ్వర్యంలో శిక్షకుడు, పీఈటీ తొగరి శ్రీనివాస్ హరైన వారితో యోగాసనాలు వేయించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానం, పటేల్ గార్డెన్, బాల భారతి వివిధ ప్రాంతాల్లో మిల్లు యునిట్ హెడ్ ఏకె మిశ్రా, జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి, తదితరులు పాల్గొన్నారు. సిర్పూర్(టీ) మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో ఆయుష్ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యోగా టీచర్ కళావతి, వైద్యుడు వైరాగడే నాగరాజ్, వైద్య సిబ్బంది అశోక్‌గౌడ్, శ్రీనివాస్, బక్కయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేమనపల్లి మండలం నీల్వాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, ప్రధానోపాధ్యాయుడు గిరిధర్‌రెడ్డి, పీఈటీ మల్లేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. మందమరి మండలం పొన్నారం జీపీ పరిధిలోని ఉపాధి పని స్థలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య, హామీ కూలీలు యోగాసనాలు వేశారు. జైనూర్ సర్కారు దవాఖానలో వైద్యాధికారులు జితేందర్ రెడ్డి, రాజు, అశోక్, మలేరియా శాఖ సబ్ యూనిట్ అధికారి గణేశ్ జాదవ్, హెచ్ వోలు రమేశ్ జాదవ్, ఆడే దిలీప్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సాంబలక్ష్మి, వైద్య ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు.., చెన్నూర్ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి పర్వతపు రవి, న్యాయవాదులు, ఇతర కోర్టు సిబ్బంది, యోగా శిక్షకుడు, న్యాయవాది రమేశ్ చందర్ గిల్డా పాల్గొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, డీపీవో భిక్షపతి, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సుధాకర్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ క్రీడా అధికారి మీనారెడ్డి, ఏసీఎంవో ఉద్ధవ్ యోగాసనాలు వేశారు.

మందమర్రిలో జయశంకర్ సార్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీసీసీ నస్పూర్ : నస్పూర్‌కాలనీ యూనియన్ ఆఫీస్ వద్ద జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

దండేపల్లి : విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న సభ్యులు

సార్.. చిరస్మరణీయుడు

- రాష్ట్ర సాధనకు కృషి మరువలేనిది
- జయశంకర్ సార్ వర్ధంతి వేడుకల్లో వక్తలు
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు.. అన్నిచోట్లా ఘన నివాళులు

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఆచార్య జయశంకర్ సార్ చిరస్మరణీయుడని పలువురు వక్తలు కొనియాడారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కూడళ్లు, కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకు సార్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి, రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని మేధావులు, యువకులు, విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారని, ఉద్యమానికి ఊపిరి అయ్యారని కొనియాడారు.

-మందమర్రి/జన్నారం/కోటపల్లి/కాగజ్‌నగర్/కాసిపేట/దండేపల్లి/సీసీసీ నస్పూర్/రామకృష్ణాపూర్, జూన్ 21

- మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ చౌరస్తా వద్ద ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జే రవీందర్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు బడికెల సంపత్, బండారి సూరిబాబు, ఎండీ అబ్బాస్, ఓ రాజశేఖర్, మద్ది శంకర్, భట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, పల్లె నర్సింగ్, బెల్లం అశోక్, అందె శ్రీకాంత్, కనకం రవీందర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి సీపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.
- జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌక్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడర్ల నర్సయ్య ఆధ్వర్యంలో పూల మాలలు వేసి, నివాళులర్పించారు. బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీధర్ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.
- కోటపల్లి మండలం బావనపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్రను వివరించారు. జయశంకర్ చిత్రపటానికి హెచ్ఎం, విద్యార్థులు పూలమాల వేసి, నివాళులర్పించారు.
- కాగజ్‌నగర్ పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. 2 నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు నారాయణ, ఏట్లాగౌడ్, రమణయ్య, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : నివాళులిర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జయశంకర్ సార్ చిత్రపటానికి సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, మద్దినేని చిన్న భీమయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకుడు దాసరి రాజన్న పూలమాలలు వేసి, నివాళులర్పించారు.
- దండేపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, సభ్యులు వెంకటేశ్, కిషన్, సత్తన్న, గంగాధర్, నాగన్న, శ్రీధర్, గంగారాం, శ్రీకాంతాచారి తదితరులు పాల్గొన్నారు.
- సీసీసీ నస్పూర్‌లోని నస్పూర్‌కాలనీలో గల టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి పెట్టం లక్ష్మణ్, నాయకులు పొగాకు రమేశ్, పానుగంటి సత్తయ్య, బండి రమేశ్ వెంకట్‌రెడ్డి, రాజునాయక్, తిరుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, సల్మాన్, హరీశ్ తదితరులు జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.
- రామకృష్ణాపూర్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని విఠల్ నగర్ చౌరస్తాలో గల జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకుడు రామిడి కుమార్, కౌన్సిలర్లు రేవెల్లి ఓదెలు, పార్వతి విజయ, నాయకులు ఎల్లబెల్లి మూర్తి, భూమయ్య, గడ్డం రాజు, పిల్లి సతీశ్, గాజుల చంద్రకిరణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు..

కాసిపేటలో సామాజిక చైతన్య వేదిక నాయకులు

కోటపల్లి : బావనపల్లి ప్రాథమిక పాఠశాలలో

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

వాంకిడి, జూన్ 21: జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలనలో భాగంగా వాంకిడి మండలం ఘాట్ జనగాంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పనులను జిల్లా విద్యాధికారి అశోక్‌తో కలిసి పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్న అన్ని పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్, ఐకేపీ అధికారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'ఈఎస్ఐ ఆసుపత్రిని తరలిస్తే ఊరుకోబోం'

కాగజ్‌నగర్, జూన్ 21 : కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్ఐ దవాఖానను తరలిస్తే ఊరుకోబోమని సీపీఎం, సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్ఐ ఆసుపత్రిని శుక్రవారం ఈఎస్ఐ కార్పొరేషన్ ఇన్‌చార్జి రీజినల్ డైరెక్టర్ గాంగ్టే తనిఖీ చేశారు. సందర్భంగా పలు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రి ఆలన పాలనా లేక కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేసి, అత్యాధునిక వసతులతో కూడిన నూతన భవనాలు నిర్మించాలని కోరారు. దవాఖానకు చెందిన భూమి కబ్జాకు గురవుతుందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్, కార్మికులు ఉన్నారు.

ఒకరికి పదేండ్ల జైలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూన్ 21 : అత్యాచారం కేసులో నిందితుడికి పదేండ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేలు జరిమాన విధిస్తూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ శుక్రవారం తీర్పునిచ్చారని ఆసిఫాబాద్ సీఐ సతీశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2021, జనవరి 5న రాత్రి మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన ఓ వివాహితతో వరుసకు మామ అయిన చునార్కర్ ముకుంద్ రావు (50) అసభ్యకరంగా ప్రవర్తించాడు. భర్త ఇంట్లో లేని సమయంలో అత్యాచారానికి ప్రయత్నించాడు. అదే సమయానికి బాధితురాలి భర్త రావడంతో ముకుంద్‌రావు పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేశ్వర్ కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరుపర్చారు. శుక్రవారం పీపీ జగన్మోహన్‌రావు సాక్షులను ప్రవేశపెట్టగా, నేరం రుజువైంది. దీంతో ముకుంద్‌రావుకు ఐపీసీ సెక్షన్ 448/376/511 ప్రకారం శిక్ష విధించారు. నేరస్తుడికి శిక్ష పడేలా కృషిచేసిన సీఐ సతీశ్, ఎస్ఐ రాజేశ్వర్‌ను ఎస్పీ శ్రీనివాస్ రావు అభినందించారు.

రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి

రెబ్బెన, జూన్ 21: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి పట్టాలు ఇచ్చి హామీ నిలుపుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్ అన్నారు. గోలేటిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గోలేటి పంచాయతీ సోనాపూర్ రెవెన్యూ గ్రామంలో 40 ఏండ్ల నుంచి ఎస్టీ, ఎస్సీ, బీసీలు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, బీసీలకు నోటీసులు ఇచ్చి, సాగు చేయవద్దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అటవీశాఖ, రెవెన్యూశాఖ అధికారులు రైతులకు న్యాయం చేసే దిశగా శాశ్వత పరిష్కరం చూపాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, రైతులు అరిగెల మధుకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, కాసర్ల సరస్వతి, జిట్టవేణి మహేశ్, జటంగుల సాయిలతో పాటు పలువురు ఉన్నారు.

తప్పిన ప్రమాదం.. స్తంభాన్ని ఢీ కొట్టిన కారు

చెన్నూర్ టౌన్, జూన్ 21 : చెన్నూర్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద శుక్రవారం కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రధాన రహదారిపై ప్రమాదం జరుగగా, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాద సమయంలో కారు ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో మూడు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అప్రమత్తమైన అధికారులు విద్యుత్‌ను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ అధికారులు మరమ్మతులు చేపడుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో సరఫరాలో అంతరాయం ఏర్పడింది. కోటపల్లి, నీల్వాయి, వేమనపల్లికి వెళ్లాల్సిన బస్సులను అక్కెపల్లి మీదుగా తరలించారు. కోటపల్లి బస్టాప్ నుంచి పోచమ్మగుడి వైపు రాకపోకలు నిలిపివేశారు. బాధితుల వివరాలు తెలియరాలేదు.

ఒకరి ఆత్మహత్య

హాజీపూర్, జూన్ 21 : మండలంలోని గుడిపేటలో గల 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో వంట మనిషిగా పని చేస్తున్న చింతపండు లింగయ్య (50) అప్పుల బాధతో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. లింగయ్యకు భార్య లత, ఇద్దరు బిడ్డలు ఉన్నారు. లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దండె విఠల్

తాండూర్, జూన్ 21 : మండలంలోని ప్రధాన సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండె విఠల్ సూచించారు. తాండూర్ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ పదవీ కాలం పూర్తి కావస్తునాన సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలు పరిష్కారం కావడంలేదని, విధుల నిర్వహణలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఎంపీపీ ప్రణయ్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వ్యవసాయానికి, గృహాలకు అప్రకటిత కరెంట్ కోతలు విధిస్తున్నారని పలువురు సభ్యులు సభలో లేవనెత్తారు. ప్రభుత్వం మారగానే మార్పు వచ్చిందని, సమావేశంలో విద్యుత్ అధికారి నివేదిక వినిపిస్తుండగానే పలుమార్లు కరెంట్‌పోవడం అందుకు నిదర్శనమని ఎంపీపీ ప్రణయ్ ఎద్దేవా చేశారు. అనంతరం ఎమ్మెల్సీ విఠల్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పలు ప్రభుత్వ పథకాలను ఇప్పటి ప్రభుత్వం నిర్వీర్యం చేసుతన్నదని, అందుకు నిదర్శనం కోకోల్లలని విమర్శించారు. ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో విఫలమైందన్నారు. రాబోయే రోజుల్లోనైనా మండల సర్వసభ్య సమావేశాల్లో స్థానిక సంస్థల అధికారి (అదనపు కలెక్టర్) ఉండేలా చూసుకోవాలని, దీంతో అధికారి దృష్టికి సమస్యలు వెళ్లి పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు. రేచిని రోడ్ రైల్వే స్టేషన్ రోడ్‌లోని రోడ్ డ్యాంతో ఇబ్బందులు పడుతున్నామని, బ్రిడ్జి నిర్మాణానికి రూ.30 లక్షలు ఎమ్మెల్సీ నిధులు కేటాయించాలని, రైల్వే స్టేషన్‌లో రెండు ఫ్లాట్ ఫాంల వరకే పూట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని, మూడో ఫ్లాట్ ఫాం వరకు కొనసాగించాలని ఎంపీపీ, జడ్పీటీసీలు ఎమ్మెల్సీకి విన్నవించారు. అనంతరం ఎమ్మెల్సీని ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సభ్యులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, ఎంపీటీసీలు మాసాడి శ్రీదేవి, పెర్క రజిత, సిరంగి శంకర్, మొగిలి శంకర్, సూరం రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుబ్బ దత్తుమూర్తి, కో-ఆప్షన్ సభ్యుడు రహమత్‌ఖాన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

తాండూర్ కేజీబీవీ ఇంటర్ విద్యార్థిని దుర్గం మమత.. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్, జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. కాగా, ఎంపీపీ చాంబర్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీ దండే విఠల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వాసాల ప్రభాకర్, ఎంపీటీసీ మాసాడి శ్రీదేవి, నాయకులు మాసాడి తిరుపతి, కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్వో సుమన చైతన్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ

సిర్పూర్(టీ), జూన్ 21 : సిర్పూర్(టీ), మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్ తనిఖీలు చేశారు. రైతులకు అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి మధులత, దుకాణా యజమానులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులను బ్లాక్‌లిస్టులోకి చేర్చాలి

మంచిర్యాల (ఏసీసీ) : లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయని రైసుమిల్లులను బ్లాక్‌లిస్టులోకి చేర్చాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పది శాతం కంటే తక్కువగా సీఎంఆర్ డెలివరీ ఉన్న రైసు మిల్లులను తనిఖీ చేసి, ధాన్యం నిల్వలను పరిశీలించాలన్నారు. నిర్లక్ష్యం వహించిన రైసుమిల్లులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2023-24 వానకాలం సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు 27 వేల 346 మెట్రిక్ టన్నుల ధాన్యం, అలాగే యాసంగికి సంబంధించి 7 వేల 81 మెట్రిక్ టన్నుల ధాన్యం సీఎంఆర్ పూర్తయ్యిందని వివరించారు. మిగిలిన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిలాల రూరల్ డెవలప్‌మెంట్ అధికారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

శ్రీరాంపూర్, జూన్ 21 : జిల్లా కేంద్రంలో భారత యాదవ సమితి జిల్లా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆ సమితి జిల్లా అధ్యక్షుడు గొర్ర తిరుపతి యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సందినేని సతీశ్ యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కుమార్ ప్రదీప్‌కు వినతి పత్రం అందించారు. గౌరవాధ్యక్షుడు ఎల్లవేణి గంగన్న యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అరిగెల పద్మ యాదవ్, ఉపాధ్యక్షుడు చెలకల మల్లేశ్ యాదవ్, సలహాదారు గెల్లు రవీందర్, భూపతి అశోక్ యాదవ్, నస్పూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొలవేణి రాజ్‌కుమార్ యాదవ్, నస్పూర్ మండల కార్యవర్గ సభ్యులు బోయిని మోహన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కమాండెంట్

హాజీపూర్, జూన్ 21 : నూతనంగా పదవీ బాధ్యతలు కలెక్టర్ దీపక్ కుమార్‌ను గుడిపేట బెటాలియన్ కమాడెంట్ జమీల్ బాషా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్, అస్టిటెంట్ కమాడెంట్లు పాల్గొన్నారు.

పరిశ్రమల సందర్శన

మందమర్రి రూరల్, జూన్ 21 : మందమర్రి పోలీస్ స్టే షన్ పరిధిలోని పరిశ్రమలను శుక్రవారం సీఐ శశిధర్ రెడ్డి సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న వలస కూలీల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారి బాగోగులను తెలుసుకొని, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సొంత పార్టీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్తే అరెస్టా?

చెన్నూర్, జూన్ 21 : తమ సొంత పార్టీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసేందుకు తన ఇంటికి వెళ్లిన మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎలా అరెస్ట్ చేస్తారని కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి రేవెల్లి మహేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. వారి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. తమ నాయకుడైన పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి మాట్లాడేందుకు వెళ్లిన బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుల అరెస్టు అన్యాయమని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చెన్నూర్, జూన్ 21 : చెన్నూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ బాల్య విద్యపై శిక్షణ

దండేపల్లి, జూన్ 21 : దండేపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీ మీటింగ్ హాలులో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ బాల్య విద్యపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రారంభోత్సవంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయులకు పూర్వ బాల్య విద్యకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగరాణి, డీడబ్ల్యూవో చిన్నయ్య, సీడీపీవో రేష్మ, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, పద్మ, కవిత, ఉమాదేవి, దీపా వాహిణి, లక్ష్మి, ట్రైనర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూన్ 21 : మహిళా సంఘాలు బ్యాంకులు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్, జనరల్ మేనేజర్ రమేశ్ అన్నారు. పట్టణంలోని బ్యాంకులో శుక్రవారం 61 మహిళా సంఘాలకు రూ.4 కోట్ల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విశ్వనాథం, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, మండల సమాఖ్యా అధ్యక్షుడు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

ఎసన్వాయిలో కళాజాత

కోటపల్లి, జూన్ 21 : కోటపల్లి మండలం ఎసన్వాయి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ యువకులకు వ్యసనాల వల్ల కలుగుతున్న అనర్థాలు, విద్య, ఉద్యోగ అవకాశాలు, సైబర్ నేరాల నివారణ,తదితర విషయాలలపై అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ సీమా నాయక్, యువ నాయకులు మారుపాక సుఖేందర్, బండి రమేశ్, డొంగ్రి మల్లేశ్ పాల్గొన్నారు.

యువకులకు అవగాహన

కాగజ్‌నగర్, జూన్ 21 : కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం అవగాహన కల్పించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అధ్యాపకుడు జనార్దన్, వెంకటేశ్వర్, దేవేందర్ పాల్గొన్నారు.

గోదావరిలో మునిగి ఒకరు మృతి

హాజీపూర్, జూన్ 21 : మండలంలోని ముల్కల్ల గోదావరి పుష్కరఘాట్‌లో తాళ్లగురిజాల దుబ్బపల్లికి చెందిన చింత కింది ఉదయ్‌కిరణ్ (22) శుక్రవారం ప్రమాదవశాత్తు మునిగి మృతిచెందినట్లు ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. ఆటో నడుపుకునే ఉదయ్‌కిరణ్, అదే గ్రామానికి చెందిన తన మిత్రుడి తల్లి మూడు నెలల మాసికం కార్యక్రమం నిర్వహించేందుకు ముల్కల్ల గోదావరికి వచ్చాడు. నీటిలోనికి దిగిన ఉదయ్‌కిరణ్, ప్రమాదవశాత్తు మునిగి చనిపోయాడు. తండ్రి సాలయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎన్‌టీఏను ప్రక్షాళన చేయాలి

చెన్నూర్, జూన్ 21 : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని ప్రక్షాళన చేయాలని ఏబీవీపీ నాయకురాలు మామిడి అక్షత డిమాండ్ చేశారు. ఈ మేరకు చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం ధర్నా చేసి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తిరుపతి, రాజ్‌కుమార్, శివకుమార్, దివ్య, శశిధర్ పాల్గొన్నారు.

ఘనంగా వట సావిత్రి వ్రతం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూన్ 21 : జిల్లా కేంద్రంలోని వాసవీనగర్‌లో శుక్రవారం మహిళలు భక్తి శ్రద్ధలతో వటసావిత్రి వ్రతాన్ని నిర్వహించారు. నైవేద్యం, పూలు, పండ్లు , సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

రెబ్బెన జూన్ 21 : మండలంలోని ఇందిరానగర్ గ్రామంతో పాటు, పలు గ్రామాల్లో మహిళలు రావి చెట్టుకు పూజలు నిర్వహించారు.

జైనూర్, జూన్ 21 : మండలంలోని హనుమాన్ మందిర్‌లో మహరాజ్ కులకర్ణి పండిట్ మహరాజ్ ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు.

కెరమెరి, జూన్ 21 : మండలంలోని శివాలయ ప్రాంగణంలో మహిళలు భక్తి శ్రద్ధలతో వటసావిత్రి పూజలు చేశారు.

వాంకిడి, జూన్ 21 : మండల కేంద్రంలోని మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు ఎంపీపీ విమలాబాయి మొక్కలను అందించారు. గాదేవార్ వీణ, రామగిరి కమల, గాదేవార్ కవిత, కేంద్రే శోభ, ముండే గీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

వీరుడికి ఎస్పీ నివాళి


భీం విగ్రహం వద్ద ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

కెరమెరి, జూన్ 21: జోడేఘాట్‌లోని కుమ్రం భీం విగ్రహానికి ఎస్పీ డీ వీ శ్రీనివాస్‌రావు పూలమాల వేసి, నివాళులర్పించారు. గ్రామాన్ని సందర్శించి, భీం సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. స్మారక మ్యూజియాన్ని సందర్శించారు. భీం మనుమడు కుమ్రం సోనేరావు, ఆదివాసీ నాయకులను సన్మానించి అల్పాహారం స్వీకరించారు. ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, ఎస్ఐ గుంపుల విజయ్, ఎంపీపీ పెందోర్ మోతీరాం, భీం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పెందోర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.